# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 154 పేజీలు - 6 సోమవారం 28 ఏప్రిల్ 2025


## అట్టారి మీదుగా 509 మంది పాక్ జాతీయుల నిష్క్రమణ

**తొలి అక్షరం/పాకిస్తాన్,ఏప్రిల్ 27:** పాకిస్తాన్‌కు చెందిన 12 కేటగరీల స్వల్పకాలిక వీసాదారులకు దేశం వీడివెళ్లేందుకు గడువు ఆదివారం ముగియగా శుక్రవారం నుంచి మూడు రోజుల్లో తొమ్మిది మంది దౌత్యవేత్తలు, అధికారులతో సహా 509 మంది పాకిస్తానీ జాతీయులు అట్టారి వాఘా సరిహద్దు మీదుగా భారత్ నుంచి నిష్క్రమించినట్లు అధికారులు వెల్లడించారు. పంజాబ్‌లో గల ఆ అంతర్జాతీయ సరిహద్దు మీదుగా 14 మంది దౌత్యవేత్తలు, అధికారులు సహా 745 మంది భారతీయులు పాకిస్తాన్ నుంఇ తిరిగి వచ్చారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులు ఈ నెల 22న పర్యాటకులు సహా 26 మందిని హతమార్చిన తరువాత 'దేశం వీడివెళ్లండి' అని పాకిస్తానీ జాతీయులకు ప్రభుత్వం నోటీస్ జారీ చేసింది.



- ●ఆపరేషన్ కగార్‌ను ఆపండి - కేంద్రానికి కేసీఆర్
- ●వచ్చేది బీఆర్ఎస్సే - వేధిస్తున్న ప్రతి పోలీస్ లెక్క తెలుస్తాం: కెసిఆర్
- ●బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు జన ప్రభంజనం
- ●నాడైనా, నేడైనా తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ : కెసిఆర్
- ●ఏడాది దాటినా ఏం చేస్తున్నారు.. సర్కారుపై కేసీఆర్ ఫైర్
- ●రేవంత్ రెడ్డి పేరు ఎత్తకుండా కేసీఆర్ ప్రసంగం

# తెలంగాణకు విలన్ నంబర్-1 కాంగ్రెస్సే

**తొలి అక్షరం/ఎల్కతుర్తి, వరంగల్,ఏప్రిల్ 27:** తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ విలన్ నంబర్ 1 అని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. 1956లో బలవంతంగా ఆంధ్రతో కలిపింది జవహర్‌లాల్ నెహ్రూ అయితే, 1969లో తెలంగాణ ఉద్యమం వస్తే..మళ్లీ కాంగ్రెస్ పార్టీ నిరంకుశంగా అణచివేసిందని విమర్శించారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ పార్టీయేనని వ్యాఖ్యానించారు. భారాస రజతోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. తొలుత జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వలసవాదుల విషకౌగిలిలో నలిగిపోతున్న నా భూమికి విముక్తి కల్పించాలనే లక్ష్యంతో ఒక్కడినే బయల్దేరానని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం బయల్దేరిన సమయంలో కొందరు వెటకారం చేశారని, అన్నింటినీ అధిగమించి పోరాడి తెలంగాణను సాధించానని చెప్పారు. ప్రజలు దీవిస్తే పదేళ్లపాటు ధగధగలాడే తెలంగాణను తయారు చేసుకున్నామన్నారు. ''1969లో మూగబోయిన తెలంగాణ ఉద్యమానికి మళ్లీ జీవం పోశాను. కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యం వేదికగా తెరాస ఆవిర్భావం జరిగింది. ఉద్యమ జెండాను దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపమని ఆనాడు చెప్పాను. 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్ని బాధలు పడ్డారో నాకు తెలుసు. ఆనాడు కాంగ్రెస్, తెదేపాలో ఉన్న నేతలు పదవుల కోసం పెదాలు మూసుకొని కూర్చున్నారు. శాసనసభలో తెలంగాణ అనే పదమే ఉపయోగించవద్దని రూలింగ్ ఇచ్చారు. తెరాస ఏర్పాటు తర్వాత మలిదశ ఉద్యమం ఉద్ధృతమైంది. సాగరహారం, వంటావార్పు, సకలజనుల సమ్మె వంటి కార్యక్రమాలతో ఉద్యమాన్ని ఉద్ధృతం చేశాం''' సాధించుకున్న తెలంగాణలో ప్రజలు దీవించి పదేళ్లపాటు అవకాశ మిస్తే.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం.

వివరాలు 2లో



## ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుంది: ప్రధాని మోడీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 27:** పహల్గామ్ ఉగ్రదాడిపై మరోసారి ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. మన్ కీ బాత్ 121వ ఎపిసోడ్‌లో ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ.. దేశాన్ని, ప్రపంచాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కాశ్మీర్ లో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక.. దాన్ని నాశనం చేయడానికి శత్రువులు ప్రయత్నించారని చెప్పారు. ఉగ్రదాడిపై అంతా అగ్రహంతో రగిలిపోతున్నారని అన్నారు. ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుందని.. ఉగ్రవాదులకు ధీటైన సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఉగ్రవాదంపై పోరాటంలో అన్ని పౌరుల ఐక్యత అత్యంత ముఖ్యమైందని.. కష్టకాలంలో దేశం మొత్తం ఏకతాటిపై నిలిచిందన్నారు. ఈ పోరాటంలో భారత లోని 1.4 బిలియన్ల ప్రజలకు ప్రపంచం అండగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాశ్మీర్‌లో శాంతి తిరిగి వస్తోందని, పర్యాటకుల సంఖ్య పెరుగుతోందని, అభివృద్ధి పనుల్లో పురోగతి ఉందని మోడీ అన్నారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు.

## స్మితా సబర్వాల్‌తో సహా 20 మంది ఐఎఎస్‌లకు స్థానచలనం




## కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించండి

- రేవంత్‌ను కోరిన శాంతి చర్చల కమిటీ



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 27:** మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్రెడ్డికి శాంతి చర్చల కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు. కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని సీఎంను కోరారు. ఈ మేరకు శాంతిచర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ సీఎంకు వినతిపత్ర అందజేశారుదీనిపై స్పందించిన సీఎంరేవంత్రెడ్డి.. నక్సలిజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలోనే చూస్తుందన్నారు. శాంతి భద్రతల అంశంగా పరిగణించదని చెప్పారు.గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపిన అనుభవం సీనియర్ నేత జానారెడ్డికి ఉంది.. ఈ అంశంపై సీనియర్ నేత జానారెడ్డి సలహాలు, సూచన లు తీసుకుంటాం.. మంత్రులతో చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటామని తెలిపారుసిఎం ను కలిసిన శాంతి చర్చల కమిటీ లో కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్ ఉన్నారు ముఖ్యమంత్రి ని కోరారు శాంతి చర్చల కమిటీ నేతలు. ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు .

## రాష్ట నూతన సీఎస్‌గా రామకృష్ణారావు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 27:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణా రావు నియమితుల య్యారు. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా, 1989 బ్యాచ్‌కు చెందిన ప్రస్తుత సీఎస్ శాంతికుమారి 2021 జనవరి నుంచి సీఎస్‌గా

వివరాలు 2లో

## తెలంగాణకు వర్ష సూచన..


- 22 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్..!



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 27:** తెలంగాణలో ఆదివారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు 22 జిల్లాలకు ఆరెంజ్, ఏడు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం

వివరాలు 2లో

## కర్రెగుట్టల్లో భారీ సొరంగం



**తొలి అక్షరం/ములుగు,ఏప్రిల్ 27:** ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టల్లో ఆరోరోజూ భద్రతా దళాల కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం ఇక్కడి అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపడుతున్నారు. బలగాలు కర్రెగుట్టలను అన్నివైపుల నుంచి చుట్టుముట్టాయి. ఈక్ర మంలో భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. వెయ్యి మంది తలదాచుకు నేందుకు వీలుగా దీని నిర్మాణం ఉంది. లోపల పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలు ఉన్నట్లు సమాచా రం. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. కొండల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గుర య్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. మరోవైపు నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా మావోయిస్టులు ఇప్పుడు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని చెబుతున్నారు.మావోయిస్టులు

వివరాలు 2లో

## రాష్ట్ర నూతన సీఎస్‌గా రామకృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరిస్తున్నారు. అయితే ఆమె పదవీ కాలం ఈ నెల 30న ముగియనుంది. తదుపరి సీఎస్‌గా రామకృష్ణారావు నియమితులయ్యారు. 1991 బ్యాచ్‌కు చెందిన రామకృష్ణ రావు ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ గా ఉన్నారు. 2016 ఫిబ్రవరి నుంచి ఆర్థిక శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టుతో ముగియనుంది.

## తెలంగాణకు వర్ష సూచన..

(మొదటి పేజీ తరువాయి)

ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీస్తాయని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.అలాగే, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. సోమవారం నుంచి రాష్ట్రంలో రెండురోజుల పాటు పొడి వాతావరణం ఏర్పడుతుందని.. బుధవారం నుంచి రెండురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

## కర్రెగుట్టల్లో భారీ సొరంగం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు ఈ ఆపరేషన్ కొనసాగించాలని ప్రభుత్వం, భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా, వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలు కొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగు తోంది. రుద్రారం పొడవునా ఉన్న కర్రెగుట్టలను తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు వేల సంఖ్యలో బలగాలు జల్లెడపడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటివరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందినట్లుగా విస్తృత ప్రచారం సాగినప్పటికీ అధికారులు నిర్ధారించలేదు.

## కొడంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి




**తొలి అక్షరం/కొడంగల్,ఏప్రిల్ 27:** వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఐనన్‌పల్లి వద్ద రెండు కార్లు కార్లు ఢీకొన్న ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన ముగ్గురు వ్యక్తులు కర్ణాటకలోని గనుగాపూర్ దత్తాత్రేయ స్వామి ఆలయానికి కారులో వెళ్లి తిరిగి వస్తుండగా.. చిట్టపల్లి-యాలమద్ది గ్రామాల మధ్య రహదారిపై బొలెరో వాహనం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా.. మృతదేహాలను కొడంగల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అత్యుత్సాహం.. బీఆర్ఎస్ సభకు వస్తున్న జనాలను అడ్డుకుంటున్న పోలీసులు

**తొలి అక్షరం/ఎల్కతుర్తి, వరంగల్,ఏప్రిల్ 27:**ఓరుగల్లు గడ్డ మీద ఎల్కతుర్తి వేదికగా కొనసాగుతున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పోలీసులు ఆటంకాలు సృష్టిస్తున్నారు. అత్యుత్సాహం ప్రదర్శిస్తూ.. గులాబీ పండుగకు తరలివస్తున్న జనాలను పోలీసులు అడ్డుకుంటున్నారు. ఎల్కతుర్తికి వచ్చే నలు వైపులా దారులను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎల్కతుర్తికి చేరుకునే మార్గాల్లో లారీలను అడ్డం పెట్టి.. బీఆర్ఎస్ సభకు తరలివస్తున్న ప్రజలకు ఆటంకం కలిగిస్తున్నారు. పోలీసుల వైఖరితో ఎటు చూసినా దాదాపు 12 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసుల తీరుపై తెలంగాణ ప్రజలు మండిపోతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకోలేకపోతుందని ప్రజలు మండిపడుతున్నారు.

# తెలంగాణకు విలన్ నంబర్-1 కాంగ్రెస్సే

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులు నిర్మించి సాగుభూమిని గణనీయంగా పెంచాం. మూడేళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాం. అద్భుతమైన తెలంగాణను నిర్మించుకున్నాం. పంజాబ్‌ను తలదన్నేలా పంటలు పండే రాష్ట్రాన్ని నిర్మించుకున్నాం. షేర్‌షా కాలం నుంచి స్వాతంత్ర్యం వచ్చే వరకు రైతుల నుంచి ఎన్నో పన్నులు వసూలు చేశారు. వారి నుంచి పన్నులు వసూలు చేసిన వారే తప్ప.. వారికి మేలు చేసిన వాళ్లు లేరు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకున్న నాథుడు లేడు""రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రైతుబంధు పథకం తీసుకొచ్చాను. రైతుబీమా అమలు చేసి రైతు కుటుంబాలను ఆదుకున్నాం. భారాస హయాంలో రైతుబంధు పథకం నిరాటంకంగా అమలైంది. వానాకాలం, యాసంగి పంటలకు సకాలంలో రైతుబంధు జమచేశాం. ఎన్నికల అజెండాలో చెప్పని ఎన్నో పథకాలను అమలు చేశాం. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణలక్ష్మి, చేపల పెంపకం వంటివి అమలు చేశాం. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించి ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చేశాం. రాష్ట్రంలో 3 మాత్రమే ఉన్న వైద్య కళాశాలల సంఖ్యను 33కి పెంచాం"

### తెలంగాణకు ఏం బీమారి వచ్చింది?

"ఎన్నో అద్భుతాలు సాధించుకున్న తెలంగాణకు ఇవాళ ఏం బీమారి వచ్చింది. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు ఎన్నెన్నో చెప్పారు. దిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు ఎన్నో హామీలిచ్చారు. పింఛను రూ.2 వేలు ఉంటే కాంగ్రెసోళ్లు రూ.4 వేలు వేస్తామన్నారు. మేం రైతుబంధు రూ.10వేలు ఇస్తే.. రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్నారు. రూ.2 లక్షల రుణమాఫీని ఒక్క సంతకంతో రద్దు చేస్తామని చెప్పారు. కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామన్నారు. ఇప్పటికీ పింఛన్లు పెరగలేదు, రుణమాఫీ పూర్తి కాలేదు. ఎన్నో మాటలు చెప్పి ప్రజలను ఏమార్చారు""ఉచిత బస్సులు పెట్టి మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితి తెచ్చారు. ప్రతి చెడు విషయానికి కేసీఆర్ కారణమని చెబుతున్నారు. మమ్మల్ని ఎవరూ నమ్మడం లేదు.. అప్పు పుడతలేదని దివాలా మాటలు మాట్లాడుతున్నారు. హామీల గురించి అడిగితే.. సంక్రాంతి, మార్చి అంటూ గడువులు చెబుతున్నారు. నా కళ్లముందే తెలంగాణ ఇలా అయిపోతుంటే దుఃఖం వస్తోంది. మళ్లీ కరెంట్ కోతలు, మోటార్లు కాలిపోయే రోజులు వచ్చాయి. కేసీఆర్ మంచిగా ఇచ్చిన కరెంట్‌కు ఇవాళ ఏమయిందని అడుగుతున్నాం. భూముల ధరలు ఎందుకు తగ్గాయి? నీళ్లు ఎక్కడికి పోయాయి? వడ్లు కొనే దిక్కులేదు.. కల్లాల్లో రైతులు ఏడుస్తున్నారు. 2014కు ముందున్న పరిస్థితులు మళ్లీ వచ్చాయి" భారాస అధినేత కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# స్మితా సబర్వాల్‌తో సహా 20 మంది ఐఎస్ఐలకు స్థానచలనం




**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 27:** తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావును ప్రభుత్వం నియమించింది. శాంతికుమారి ఈ నెల 30న పదవీ విరమణ చేయనుండడంతో ఆమె.. స్థానంలో రామకృష్ణారావుకు బాధ్యతలు అప్పగించింది.గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్‌గా శశాంక్ గోయల్‌ను నియమించింది. ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్, పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా సంజయ్‌కు మార్‌కు బాధ్యతలు అప్పగించింది.ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రెటరీగా స్మితా సబర్వాల్, కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా దాన కిశోర్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్‌ఎండీఏ వెలుపల) టీకే శ్రీదేవి, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శిగా (హెచ్‌ఎండీఏ పరిధి) ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్‌ను నియమించింది. ఫ్యూచర్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కే శశాంక, జెన్‌కో సీఎండీగా ఎస్ హరీశ్, రాష్ట్ర మానవహక్కుల కమిషనర్ సెక్రటరీ-సీఈవోగా నిఖిల, ఆరోగ్యం-కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా సంగీత సత్యనారాయణ, దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట దేవస్థానం ఈవోగా ఎస్ వెంకటరావు, సెర్ప్ అదనపు సీఈవోగా పీ కాత్యాయనీదేవి, ఇండస్ట్రీ-ఇన్వెస్ట్‌మెంట్ సెల్ అదనపు సీఈవోగా ఈవీ నర్సింహారెడ్డికి బాధ్యతలు అప్పగించింది.జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్‌రావు, టీజీఎంఎస్‌ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఫణీంద్రారెడ్డి, పంచాయతీరాజ్ - గ్రామీణాభివృద్ధిశాఖ జాయింట్ కమిషనర్‌గా కధివరన్, హైదరాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విద్యాసాగర్, పీ ఉపేంద్రారెడ్డి (నాన్‌కేడర్)ని హెచ్‌ఎండీఏ సెక్రెటరీగా నియమిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# భారత్ పై అణుబాంబులతో విరుచుకుపడుతాము..హెచ్చరిన పాకిస్థాన్

**తొలి అక్షరం/పాకిస్థాన్,ఏప్రిల్ 27:** భారతదేశంపై అణు బాంబులతో విరుచుకుపడుతామని పాకిస్థాన్ హెచ్చరించింది. ఆదివారం పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ భారత్‌పై ఇక బహిరంగ అణ్వాయుధ ప్రతీకార దాడికి దిగుతామని హెచ్చరించారు. ఇప్పటికే తమ వద్ద ఉన్న 130 అణ్వాయుధ వ్యవస్థలను మహరించినట్లు వీటికి తోడుగా ఘోరి, షహీన్, గజ్నవి వంటి క్షిపణులను సిద్ధం చేశామని, ఇక భారతదేశం దారికి రాకపోతే వీటిని ప్రయోగించి తీరుతామని ఆయన హెచ్చరించారు. పాకిస్థాన్‌కు భారతదేశం నీటి సరఫరా నిలిపివేసి చూస్తే ఇక పరిస్థితి ఎంత తీవ్రస్థాయికి వెళ్లుతుందో తాము చెప్పలేమని అన్నారు. ఇక కాబోయే చర్యలు తమ దేశ సైనిక వర్గాలు చూసుకుంటాయి. తమ వద్ద ఉన్న ఆయధాలకు తిరుగులేదు, ఇక ప్రత్యేకించి అణుబాంబుల గురించి చెప్పాల్సిన పనిలేదని మంత్రి వివరించారు. భారత్‌పై ఇక తమది పూర్తి స్థాయి యుద్ధం అని ప్రకటించారు. ఈ మంత్రి ప్రకటన పలువిధాలుగా కలవరం లేవనెత్తింది. తమ దేశంలో పలు చోట్ల అత్యంత వ్యూహాత్మకంగా అణ్వాయుధాలను నిలిపి ఉంచినట్లు ఆయన తెలిపారు. పాకిస్థాన్ గగనతలంపై వైమానిక యానం నిషేధాన్ని అమలు చేస్తే అది భారత్‌కు పిడుగుపాటు అవుతుందని, వెంటనే భారత్‌కు చెందిన పలు వైమానిక సంస్థలు కుప్పకూలుతాయి.ఇండియన్ ఎయిర్‌లైన్స్ పతనం కేవలం భారత ప్రభుత్వ చేతల్లో ఉందని తెలిపారు. తాము అణ్వాయుధాలను కేవలం ప్రదర్శనలకు సిద్ధం చేసుకోలేదని , వీటికి పనిచెప్పే క్షణం ఇప్పటికే వచ్చిందని వ్యాఖ్యానించారు. బెదిరిస్తే బెదిరిపోం, రెచ్చగొడితే చూస్తూ ఊరుకునేది లేదని, ఏరిపారేస్తామని తెలిపారు. తమ అణ్వాయుధ శక్తి పాటవం గురించి భారత్‌కు సరియైన అవగావహన లేదన్నారు. భారతదేశంపైకి తమ ఆయుధాలు ఏ దిక్కు నుంచి ఎప్పుడు ఏ విధంగా వచ్చిపడుతాయనేది ఎవరికి తెలియదని తెలిపారు. ఇక్కడి ఖండాంతర భీకర క్షిపణుల గురిని పూర్తిగా భారత్ వైపు నిలిపివుంచామని ,ఇక ట్రిగ్గర్ నొక్కడమే తరువాయి అని, విధ్వంసానికి బాధ్యులు ఎవరు? అనేది తరువాత తెలుసుకుని ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. ఉగ్రదాడుల సాకుతో పాకిస్థాన్‌కు ఏకపక్షంగా నదీ జలాల పంపిణి నిలిపివేస్తారా? గగనతల రాకపోకలకు వీలు కల్పించకుండా ఉంటారా? వీసాల రద్దుకు దిగుతారా? దీని వల్ల నష్టం ఎవరికి తెలుసా? అని ప్రశ్నించారు. ఇప్పటికే ఈ రెండు రోజుల్లోనే భారతీయ వైమానిక రంగం కుదేలు అయింది. మరో పదిరోజులు పోతే పూర్తిగా దివాళాకు వెళ్లుతుందని హెచ్చరించారు పలు ప్రతీకార చర్యలతో భారత్ తనకు తాను శిక్ష విధించుకొంటోంది. ఇది ఓ విధంగా భారత్ స్వీయ లిఖిత మరణశాసనం కానుందని ఘాటుగా స్పందించారు.

**పదే పదే ఉగ్ర దాడుల పసలేని వాదన...**ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా ఉగ్రదాడులు జరిగినా వాటికి పాకిస్థాన్‌పై నిందలకు దిగడం భారత్‌కు అలవాటు అయింది. అసలు ఎందుకు దాడులు జరిగాయి? ఆ దేశ ఇంటలిజెన్స్ వర్గాల వైఫల్యం గురించి , డీలా పడ్డ భద్రతా బలగాల శక్తియుక్తుల గురించి విశ్లేషించుకోవడం లేదని మంత్రి మండిపడ్డారు. వాణిజ్యపరమైన ఆంక్షలకు దిగడం కేవలం భారత్‌కు తెలుసునా? ఇప్పటికే తమ దేశం పలు ప్రతిచర్యలకు దిగిందని గుర్తు చేశారు. ఇటీవలే పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా అసిఫ్ ఓ ప్రకటన చేశారు. ఇందులో ఆయన తమ దేశం పలు కారణాలతో ఉగ్రవాద సంస్థలకు నిధులు అందించడం ,మద్దతు నివ్వడం జరిగిందని , శిక్షణ కూడా సాగుతోందని అంగీకరించారు. గత మూడు దశాబ్దాలుగా ఇదే తంతు సాగుతోందని తెలిపి ఇందుకు ప్రధాన కారణం, తెరవెనుక సూత్రధారులు అమెరికా, యూరప్ దేశాలు, బ్రిటన్ అని విమర్శించారు.ఈ చెత్త పనిని తాము ఇతర దేశాలతో కలిసి సాగిస్తున్నామని , అయితే ఈ తప్పిదంతో తమ దేశం పూర్తిగా కోలుకోలేని రీతిలో దిగజారిందని గుర్తించి చింతిస్తున్నామని కూడా ఓ ఇంటర్వ్యూలో ఈ మంత్రి తెలిపారు. తమ దేశం సోవియల్ యూనియ్ వ్యతిరేక యుద్ధంలో చేరకపోయి ఉంటే, తరువాత 9/11 దాడుల అనంతరం అమెరికాకు అనుకూల ధోరణి అవలంభించకుండా , స్వతంత్రంగా ఉండి ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి రాకపోయేదని, తిరుగులేని విజయపథంలో సాగేవారిమని చెప్పారు. అసలు పాకిస్థాన్‌లో ఇప్పుడు లష్కరే తోయిబా ఆనవాళ్లే లేవు. దాడులకు ఇక్కడి నుంచి వ్యూహ రచన సాగిందని, ఉగ్రవాదులు సరిహద్దులుదాటి వెళ్లి దాడులకు దిగుతున్నారని చెప్పడం కేవలం భారతదేశ వైఫల్యం తప్పితే మరోటి కాదని పాకిస్థాన్ మంత్రులు ఇప్పుడు ఎదురుదాడులకు దిగుతున్నారు.



# పహల్‌గామ్ ఉగ్రదాడి కేసులో కీలక మలుపు..

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 27:** ప్రకృతి అందాల నడుమ అత్యంత సౌందర్యంగా ఉండే పహల్‌గామ్‌లో ఈ నెల 22వ తేదీన ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. పర్యాటకులపై విచక్షణరహితంగా కాల్పులు జరిపి 28 మంది ప్రాణాలు తీశారు. ఈ ఘటన యావత్ భారతదేశాన్ని కుదిపేసింది. ఉగ్రవాదలకు వ్యతిరేకంగా అందరిని ఒక తాటిపైకి తెచ్చింది. ఉగ్రవాదులను, వారిని భారత్‌పైకి ఉసిగొల్పుతున్న పాకిస్థాన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఈ కేసును భారత భద్రత బలగాలు, జమ్ము కశ్మీర్ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నాయి. అయితే ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఎ)కి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అప్పగించింది. ఘటన జరిగిన సమయంలో ఉగ్రవాదులను చూసిన పర్యటకులను పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఉగ్రవాద నిరోధక సంస్థకు చెందిన పోలీస్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో విచారిస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులు తెలిపారు.పహల్‌గామ్‌లోకి ప్రవేశించే, బయటకు వెళ్లే మార్గాలను ఫోరెన్సిక్ బృందం సహాయంతో తనిఖీలు చేస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులు తెలిపారు. ఘటనస్థలంలో తీసుకున్న ఫోటోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని.. ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.



# పూలే అంబేద్కర్ ఆశయాలు సాధించాలి

**• కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** అణగారిన వర్గాలకు రాజ్యాంగంలో పొందుపరిచిన అన్ని హక్కులు దక్కేలా పూలే, అంబేద్కర్ ఆశయ సాధన కోసం పోరాటాలు నిర్వహించాలని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఐఎంఎ హాల్లో చీపిరి యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన పూలే అంబేద్కర్ జన జాతర సభలో గడ్డం కృష్ణ మాట్లాడారు భారతదేశం 77 సంవత్సరాల స్వాతంత్ర్యం సాధించినప్పటికీ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇంకా పోరాడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని హక్కుల ద్వారా అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు నాయకులు ఆ రాజ్యాంగాన్ని అమలు పరచడంలో చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. రాజకీయ నాయకులను అగ్రస్థానంలో నిలబెట్టిన రాజ్యాంగాన్ని కనుమరుగు చేసి మనువాద సిద్ధాంతాన్ని తేవడం కోసం ప్రయత్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని మార్చివేసి మనువాద సిద్ధాంతాన్ని తేవడం కోసం ప్రయత్నం చేయడం దురదృష్టకరమన్నారు. దేశంలో సంపద సృష్టించడంలో అణగారిన వర్గాలు అగ్రస్థానంలో ఉండగా వారికి సంపదలో వాటా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణ భావజాలం కలిగిన ఆధిపత్య కులాలు జ్ఞానవంతులుగా వెలసిల్లుతున్నారని అసలు జ్ఞానవంతులు దళిత బహుజనలేనని అన్నారు. దేశాభివృద్ధిలో అణగారిన కులాల పాత్ర కీలకంగా ఉండగా అధికారంలో వాటా వారికి దక్కడం లేదని అన్నారు. దేశంలో రాజకీయ అధికారం దళిత బహుజనులకు ఎప్పుడైతే వస్తుందో అప్పుడే పూలే, అంబేద్కర్ ఆశయాలు నెరవేరుతాయి అని అన్నారు. మహబూబాబాద్ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఫిరోజ్ గణేష్ మాట్లాడుతూ దేశంలో దళిత బహుజనులను అణిచివేసేలా మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావడం





కోసం బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. దళిత, గిరిజన బహుజన ఐక్యంగా ఉండాలని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ద్వారానే చరిత్రలో మన హక్కులు రక్షించబడతాయని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దళిత బహుజనులు విజ్ఞాన శిఖరాలు అధిరోహించాలని అన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కుల వివక్షత అంటరాని తనం కేవలం భారత దేశంలోనే ఉండడం దురదృష్టకరమన్నారు. భారత దేశ విజ్ఞాన గతిని మార్చడంలో పూలే,అంబేద్కర్ జననం చారిత్రాత్మక అన్నారు. దేశంలో ఇంకా కుల వివక్షత కొనసాగడం దుర్మార్గమని అన్నారు. కులం, మతం పేరుతో సనాతన సాంప్రదాయ వివక్షను సజీవంగా ఉంచడానికి ఆదిపత్య కుల భావజాలం కొనసాగుతుందని విమర్శించారు. దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో గాంధీ ప్రముఖ పాత్ర వహిస్తే సామాజిక ఉద్యమాన్ని నిర్వహించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. అణగారిన వర్గాలు, అంటరాని కులాల ఆత్మగౌరవం కోసం పూలే, అంబేద్కర్ జీవితాంతం పోరాటాలు నిర్వహించారు. అన్నారు సేవ కులాలకు సంపదలో వాటా దక్కనంత కాలం, భూ పంపిణీ జరగనంత కాలం కుల నిర్మూలన జరగనంత కాలం దేశంలో అభివృద్ధి జరగదని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో అందరికీ ఓటు కల్పించడం కీలకం అని అన్నారు. పేదోనికి, ధనుకునికి అనగారిన కులాలకు, అగ్రవర్ణాలకు ఒకే ఓటు కేటాయించడం అంబేద్కర్ సాధించిన విజయమన్నారు. మనువాదానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడింది అంబేద్కర్ అయితే మనువాదాన్ని కాల్చిన విప్లవకారుడు పూలే అని అన్నారు. మహాత్మా గాంధీ కంటే ముందే మహాత్మా జ్యోతిబాపూలే గా బిరుదు పొందిన మహనీయుడు పూలే అని కొనియాడారు. మనువాదాన్ని ప్రశ్నించే గొంతుకలు ఐక్యం కావాలని అంబేద్కర్, పూలే ఆశయాలు కొనసాగించాలని అన్నారు. దళితులు, స్త్రీల విద్య కోసం సావిత్రిబాయి పూలే మొదటి తరంలో ఉద్యమాన్ని నిర్వహించారని అన్నారు. నేడు పాలకులు ఓటును అంగడి సరుకుగా మార్చారని దుయ్యపట్టారు. అణగారిన వర్గాలు తమ ఓటు తాము వేసుకుంటే సంపన్నులవుతారని విజ్ఞానవంతులు అవుతారని అమ్ముకుంటే అజ్ఞానులుగా మిగిలిపోతారని అన్నారు. అణగారిన వర్గాలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అదే అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దుడ్డేల రామ్మూర్తి, చాగంటి ప్రభాకర్, గుగులోతు కిషన్ నాయక్, గుగ్గిళ్ళ పేరయ్య, పిల్లి సుధాకర్, నీరుటి శామ్యూల్, వీరస్వామి, భానోతు వెంకన్న, ఎండి రజియా, కత్తుల రేణుక, చింత ఎల్లయ్య, నిడగొండ చంటి, శేషం ప్రశాంత్, మచ్చ వెంకన్న, చేపూరి గణేష్, దోనిక దర్గయ్య, మాదాసు రాజు, సర్వయ్య, సోమారపు ఎల్లయ్య, గంగరాజు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి

**• ఆదివాసులకు రక్షణ కల్పించాలి • దళిత, గిరిజన, ప్రజా సంఘాలు, మహిళా సంఘాల డిమాండ్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్. దళిత గిరిజన ప్రజా సంఘాల తో గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్ నాయక్ సారధ్యంలో మహబూబాబాద్ కోర్టు ప్రాంణంగాంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలని ఆదివాసులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్,ఎంఎస్ఎఫ్, ఎంఎంఎస్, విహెచ్పిఎస్, ఎల్ హెచ్ పి ఎస్, ఆదివాసి హక్కుల పోరాట సమితి, మాల మహానాడు, ఎం ఈ ఎఫ్,జి ఎస్ సి వి సంఘాల నాయకులు పాల్గొని దండకారణ్యంలో ఉన్న ఆదివాసులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఖనిజ సంపద కోసం కార్పొరేట్ సంస్థల కోసం దండకారణ్యంలో ఉన్న ఆదివాసులను ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసులను ఆగం చేస్తున్నారు. కేంద్ర



బలగాలను దింపి అమాయక ఆదివాసులపై గ్రామాలపై అమానుష దాడులు చేస్తూ అటవీ సంపాదను కొల్లగొడుతున్నారు. కార్పొరేటర్ల కోసమే మావోయిస్టులు పేరుతో పసిపాప నుండి పండు ముసలి వాళ్ళ వరకు ఉన్న ఆదివాసులపై మరణ హోమం నిర్వహిస్తున్నారు. ఆదివాసులకు రాజ్యంగ బద్దంగా ఉన్న చట్టాలు ఫీసా, 1/70, 5, 6 షెడ్యూలు,అడవి హక్కుల చట్టం ఎన్నో చట్టాలున్న వాటినీ కాలరాశి అమాయక ఆదివాసులను బలి చేయడం ఎంతవరకు సమంజసం. మానవ హక్కులను కాలరాయడం ఇది గత నాలుగు రోజులుగా కర్రెగుట్ట ప్రాంతాన్ని కేంద్ర బలగాలు మోహరించి ఆదివాసులకు రక్షణ లేకుండా చేస్తున్నారు.వెంటనే కేంద్ర బలగాలను వెనక తీసుకోవాలి. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి అమాయక ఆదివాసి గిరిజనులపై జరుగుతున్న దౌర్జన్యకాండ ను ఆపాలి.ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివాసిలను రక్షించి అడవి సంపాదన కాపాడాలి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య, ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ కార్యదర్శి హరినాయక్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, మాదిగ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సోమవారపు ఐలయ్య, టిపిఎఫ్ భూక్య సత్యనారాయణ, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లగొల్ల వెంకన్న, న్యాయవాది బానోతు మోహన్ నాయక్ మేకల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు




**• జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి' (ఆర్.ఓ.ఆర్) చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. ఆదివారం సీరోలు మండలకేంద్రం లోని కాంపెల్లి రైతు వైదికలో ఏర్పాటుచేసిన సదస్సులో తెలంగాణ గీతం ఆలపించి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, భూభారతి నూతన చట్టంలోని అంశాలు చదివి రైతులకు అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ భూభారతి చట్టంపై, అందులో పొందుపర్చిన అంశాల గురించి కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు.ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని,రైతుల భూములకు భరోసా కల్పిస్తుందని సూచించారు. భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు.ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు.తమకు న్యాయం జరగలేదని భావిస్తే రైతులు ఆర్డీఓకు, అనంతరం కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ లో కూడా అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై



అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆన్లైన్లో భూ భారతి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగతా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు.ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని,గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఈ సదస్సులో నూతన చట్టంపై సంస్కృతిక సారధి సభ్యులు పాడిన పాటలు రైతులను ఆకట్టుకున్నాయి,ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస నారాయణమూర్తి,ఎంపిడిఓ ఎండి గౌస్, వ్యవసాయ శాఖ అధికారులు ఛాయ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల సందర్శించిన సివిల్ సప్లయ్ టెక్నికల్ అధికారి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం,సర్వపల్లి గ్రామాల్లోని పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలును ఆదివారం రోజున సందర్శించిన సివిల్ సప్లయ్ టెక్నికల్ అధికారి సోమేశ్వర్. వారు మాట్లాడుతూ మార్కెట్లు నందు రైతులకు సమస్యలు లేకుండా చూసుకోవాలి అని అన్నా రు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు పలు సూచనలు ఇచ్చారు.

## శ్రీ శ్రీనివాస కిడ్నీ హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక జగదేపూర్ చౌరస్తా ప్రగతి నగర్ లో ఆదివారం రోజున శ్రీ శ్రీనివాస కిడ్నీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కిడ్నీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ బానోతు మాట్లాడుతూ శిబిరానికి పట్టణ మరియు పరిసర ప్రాంతాల నుండి దాదాపుగా 200 మంది పేషెంట్లు హాజరయ్యారని మరియు వారందరికీ ఉచితంగా రక్త మరియు మూత్ర పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేసమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భువనగిరి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మరిన్ని ఇలాంటి సేవలు భవిష్యత్తులో చేస్తామని తెలిపారు. డా. నితిన్ షాహ్, సునీల్ కుమార్, మనోజ్, చక్రి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్‌కు రివార్డు...

**- డీజీపీ చేతులు మీదుగా రివార్డు అందుకున్న పెండ్యాల దేవేందర్**



**తొలి అక్షర/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** వరంగల్ టాస్క్ ఫోర్స్ విభాగంలో విధులు నిర్వహించిన సీఐ పెండ్యాల దేవేందర్ కు మాదకద్రవ్యాలు నిర్మూలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డు .ఈ సందర్భంగా సిఐ పెండ్యాల దేవేందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు నిర్మూలనలో భాగంగా నాకు అవార్డు రావడం అవార్డుని తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీద నుంచి అందుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి వారి భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఈ సందర్భంగా సిఐ పెండ్యాల దేవేందర్ యువతకు సందేశం ఇచ్చారు.సి ఐ పెండ్యాల దేవేందర్ మాదకద్రవ్యాల నిర్మూలన రివార్డు అందుకున్నందుకు పలువురు ఉన్నత అధికారులు శుభాకాంక్షలు తెలిపారు...

## ఆలేరు మండల ప్రజలకు పోలీసు వారి సూచనలు

**- ఆలేరు ఎస్సై కోమండ్ల రజనీకర్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27:** ప్రతి సంవత్సరం వేసవికాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతుంటాయి వేసవి సెలవులు కావడంతో చాలామంది సొంతూర్లకు, విహారయాత్రలకు, తీర్థాయాత్రలకు,వివాహ కార్యక్రమాలకు వెళ్తుంటారు. వేసవిలో ఉడకపోతకు ఆరుబయట నిద్రిస్తుంటారు ఇదే అదునుగా దొంగలు రెచ్చిపోతారు ప్రజలు అప్రమత్తంగా ఉంటే దొంగతనాలను అరికట్టవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు. రాత్రి సమయంలో ఆరుబయట నిద్రించేవారు విలువైన ఆభరణాలు ధరించకూడదని ఊరికి వెళ్లిన సమయంలో పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని విలువైన వస్తువులు ఆభరణాలు నగదు ఇంటిలో ఉంచరాదని ఇంటి లోపల బయట లైట్లు వేసి ఉండాలి టూరు వివరాలను సోషల్ మీడియాలో షేర్ చేయకూడదు. మహిళలు ఒంటరిగా బయటికి వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి అపరిచిత వ్యక్తుల కదిలికలపైన అనుమానం వస్తే డయల్ 100 లేదా 112 లో టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి సంప్రదించాలి. బ్యాంక్ అకౌంట్, ఏటీఎం కార్డులో ఓటీపీ వివరాలు ఎవరికీ చెప్పవద్దు అని ఆలేరు మండల ప్రజలకు ఎస్సై కోమాండ్ల రజనీకర్ రెడ్డి సూచించారు.

## ఎల్కతుర్తి బిఆర్ఎస్ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27:** యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి వరంగల్ జిల్లా ఎల్కతుర్తి బిఆర్ఎస్ సభకు బయలుదేరిన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు.పల్లె పల్లెనా గులాబీ జెండాలను ఎగురవేయడంతో గుబాళించిన గులాబీ జెండాలు. ప్రతి దారి గులాబీ మయమై వరంగల్ జిల్లా ఎల్కతుర్తి వైపు పయనమై బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు. గ్రామాల్లో అంతటా ఇంటి పండుగలా సంబరాలు. కనీవినీ ఎరగని రీతిలో గ్రామాల నుంచి కదులుతున్న గులాబీ దళాలు 25వసంతాల బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని చరిత్ర చెప్పుకునేలా విజయవంతం చేయబోతున్న తెలంగాణ ప్రజానీకం. జై తెలంగాణ అంటూ బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు.

## భారీ వర్షంతో తడిసిన ధాన్యం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్, వలిగొండ మండలాల్లో ఆదివారం రోజు ఉదయం ఉరుములు మెర్పులతో కూడిన భారీ వర్షం కురుసింది. ఈ వర్షానికి ఆరుగాలం కష్టపడి పంట పండించిన అన్నదాతలు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోకి తరలించి కొనుగోలు చేసే సమయానికి భారీ వర్షాలు కురవడంతో ధాన్యం తడిసి ముద్దయ్యాయి. కష్టపడి పండించిన పంట నీటి పాలు కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో అగమ్యగోచరంగా ఉన్నారు.చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ లు మార్కెట్ల తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.



## బిఆర్ఎస్ నాయకులు మజ్జిగ రాంబాబు తండ్రి నర్సయ్య మృతికి సంతాపం తెలిపిన మండల బిఆర్ఎస్ నాయకులు

**● మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహకారం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ నాయకులు కురుమ సంఘం అధ్యక్షులు మజ్జిగ రాంబాబు తండ్రి మజ్జిగ నర్సయ్య అనారోగ్యంతో శనివారం నాడు మధ్యాహ్నం మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ గారు,తాజామాజీ ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డిలు మృతుడు మజ్జిగ నర్సయ్య పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ తరపున 5000 రూ.ల ఆర్థిక సహాయాన్ని అందచేశారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, జిల్లా నాయకులు కోరే భిక్షపతి, మహిళ మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, కొండపల్లి అబ్బ సాయిలు, బొంబాయి నరసయ్య, కోరే అయాలం ,మజ్జిగ నరేష్, కోరే శీను, ఎండి హైమద్, యాస మహేందర్ రెడ్డి,గడ్డం సతీష్, పంజాల రాజు ,లోడి ప్రదీప్, మజ్జిగ మల్లయ్య, నాతి బిక్షపతి, తదరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ ఉగ్రదాడిని నిరసిస్తూ సిపిఎం కొవ్వత్తుల ప్రదర్శన



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27:** కాశ్మీర్ పహాలగన్ లో యాత్రికులపై జరిగిన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ మునిపంపుల గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరులకు నివాళులర్పిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ కాశ్మీర్ లో భారతీయులపై కాల్పులు జరిపి ఉగ్రదాడి జరిపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని.మతం పేరుతో మారణాహోమం చేస్తున్న ఉగ్రవాదాన్ని దేశ ప్రజలంతా సంఘటీతంగా తిప్పి కొట్టాలని అన్నారు.దాడిపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు.దేశ భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్,జంపాల అండాలు, నోముల రమేష్, నాయకులు బూడిద బిక్షం,పులిపలుపుల నాగార్జున,కుక్కడుపు స్వామీ, అప్పం సురేందర్, శిరీషాల యాదగిరి, జోగుల ధనలక్ష్మి, తాళ్లపల్లి హేమలత, ఎడ్ల ధనమ్మ, బొడ్డుపల్లి సంధ్య,పోగుల ఉపేందర్,బత్తిని సందీప్,బూడిద మధు, పల్లె బాలకృష్ణ, మేకల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తాజ్పూర్ నుండి డా. ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభకు బయలుదేరిన నాయకులు






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో నుండి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న 25వ రజతోత్సవ బహిరంగ సభకు తాజ్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభకు పెద్ద ఎత్తున నాయకులు బయలుదేరారు. ముందుగా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక రకమైన వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్లపాటు చేసిన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ సురేష్ మరియు మాజీ వార్డు సభ్యులు, కార్యకర్తలు నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథి బృందాల పాటల ద్వారా నూతన భూభారతి- 2025 చట్టంపై విస్తృత ప్రచారం

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులలో సాంస్కృతిక సారథి బృందాలు కొమిరె వెంకన్న, మెరుగు రవీందర్ గౌడ్, గిద్దె రాంనర్సయ్య, బృందాలు విస్తృతంగా సామాన్య ప్రజలకు రైతులకు అర్థమయ్యే రీతిలో భూభారతి చట్టంపై తమ పాటల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు. రెవెన్యూ సదస్సులు ప్రారంభానికి ముందు రైతులను సమీకరించి రైతు వేదికలలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి చట్టం, ఆరు గ్యారంటీల పథకాల అమలు రాజీవ్ యువ వికాసం పథకం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్, రైతు భరోసా రుణమాఫీ, సన్న బియ్యం పథకం, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత, మహాలక్ష్మి పథకం, ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తమ పాటలు, ఆటలు ప్రదర్శనల ద్వారా అందరిని ఆకట్టుకుంటున్నాయి.



## బిఆర్ఎస్ కార్యకర్త పోలేపాక అబ్బయ్య మృతి

**● కుటుంబ సభ్యులకు 5000 రూ.ల ఆర్థిక సహాయం అందించిన కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామం ఆదివారం రోజున బిఆర్ఎస్ కార్యకర్త పోలేపాక అబ్బయ్య మరణించడం జరిగింది. వారి మరణానికి సంతాపం తెలియజేస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి రూ.5,000/- ఆర్థిక సాయం పారుపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని రంగయ్య అధ్యక్షతన ఇవ్వడం జరిగింది. ఇంటి కార్యక్రమంలో పారుపల్లి గ్రామ తాజామాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్ , మాజీ వైస్ ఎంపిపి బూడిద రాములు గౌడ్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంసాని రాంరెడ్డి,లగ్గని లక్ష్మీనారాయణ, పోతుగంటి అంజయ్య,దుంపల కిషన్ రెడ్డి, దయ్యాల విక్రమ్, పయ్యావుల వెంకటయ్య, పోలేపాక కుమార్, ఆంజనేయులు, పల్లెర్ల నరేందర్, యాదయ్య, పాల్గొన్నారు.

## తెలంగాణ పాడి రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నర్సింహులుకి శ్రీకృష్ణ పాల సోసైటీ సభ్యుల సన్మానం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** తెలంగాణ పాడి రైతు రాష్ట్ర సంఘం కన్వీనర్ గా ఎన్నికయినా మంగ నర్సింహులుకి ఆదివారం రోజు శ్రీకృష్ణ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ దూడల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.తెలంగాణ పాడి రైతు రాష్ట్ర సంఘం కన్వీనర్ మంగ నర్సింహులు మాట్లాడుతూ విజయ డైరీ మాదిరిగానే మదర్ డైరీకి కుడా 50 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులకు పాల బిల్లులు పెండింగ్ లేకుండా వెంటనే పాత బకాయిలు చెల్లించాలని మరియు ప్రభుత్వం రైతులకు 5 రూపాయల ఇన్సెంటివ్ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఆ హామీని నిలబెట్టుకోవని డిమాండ్ చేశారు. పాల బిల్లులు 10 రోజుల కొకసారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో శ్రీ కృష్ణ పాల సంఘ సభ్యులు మొరిగాడి అశోక్,జల్లి నర్సింహులు,పంతం కృష్ణ,జుకంటి శంకర్,మొరిగాడి అంజయ్య,గాండ్ల శ్రీకాంత్,మాజీ వార్డు సభ్యులు జింకల రామకృష్ణ యాదవ్,ఏలగల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముగిసిన మాకుల జాతర

**● సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ● ఆలయ ఈఓ కలకోట వేణుగోపాల్**



**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 27:** కోరిన కోర్కెలు తీర్చిభక్తుల కొంగు బంగారంగా భాసిల్లుతున్న శ్రీ మాకుల శ్రీ వేంకటేశ్వరస్వామి జాతర దేవుని దయతో విజయవంతమైందని మాకుల వేంకటేశ్వరస్వామి దేవస్థాన ఈఓ కలకోట వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ జాతరను అందరి సహాయ సహకారాలతో విజయవంతం చేయగలిగామని, జాతర ఏర్పాట్లు,నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయన్నారు.విధి నిర్వహణలో సహకరించిన పోలీస్,మున్సిపల్, రెవెన్యూ,ఆరోగ్య,విద్యుత్ తదితర శాఖల అధికారులు, సిబ్బందితో పాటు పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, పూజారులు సమన్వయంతో పని చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జారత విజయవంతం చేశారని తెలిపారు. జాతర విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కుటుంబ కలహాలతో తమ్ముడి కుటుంబంపై అన్న దాడి

**● తగలబెట్టిన ద్విచక్ర వాహనం ● కారు అద్దాలు ధ్వంసం**

**● న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధితులు చల్ల ఉమారవి**






**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 27:** ఆస్తి తగాదాలతో అన్నదమ్ముల మధ్య గొడవ జరగగా...తమ్ముడు భార్యపై అన్న పెట్రోల్ తో దాడి చేయగా త్రుటిలో తప్పించుకొని పక్కనే ఉన్న ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధమైంది...అలాగే ఇంటిముందు పార్క్ చేసి ఉన్న కారు అద్దాలను పూర్తిగా ధ్వంసం చేశారు.. ఈ సంఘటన మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామంలో చోటుచేసుకుంది.. బాధితులు చల్ల ఉమారవి తెలిపిన వివరాల ప్రకారం ఐదు ఎకరాల భూమి విషయంలో గత పది సంవత్సరాల నుండి మా అన్న అయినా చల్ల సత్యనారాయణ భూ విషయంలో తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని,భూమిపై వస్తే బెదిరింపులకు గురి చేస్తూ వస్తున్నారన్నారు..మా తల్లిదండ్రులు చల్లా మల్సూర్ ఉపేంద్ర కు ముగ్గురు సంతానమని పెద్దవాడైన సత్యనారాయణ భూమి విషయంలో కన్న తల్లిదండ్రులకు,తోడబుట్టిన అన్నదమ్ములకు ఇబ్బందులకు గురి చేస్తూ ఒక్కరే భూమిని ఆక్రమించుకొని తింటున్నారన్నారు.. ఈ విషయమై రెండు నెలల క్రితం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని పోలీసులు ముగ్గురు సమభాగం తీసుకోవాలని తీర్పు చెప్పారన్నారు.. అందులో భాగంగానే 5 ఎకరాల మామిడి తోటలో నా భాగంలో నేను మామిడికాయలు కోస్తూ ఉండగా, పెట్రోల్ బాటిల్ తో వచ్చే నా భార్య పై దాడి చేయగా త్రుటిలో తప్పించుకుందని,పక్కనే ఉన్న ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయిందని,అలాగే కారు అద్దాలు ధ్వంసం చేసి రాళ్లతో కొట్టి అనరాని మాటలు తిడుతూ చంపేస్తానని బెదిరించారన్నారు.. రాజకీయ పలుకుబడితో నన్ను ఎవరు ఏం చేయలేరు అనే ధీమాతో అన్న అయినా సత్యనారాయణ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని, వీరారం గ్రామంలో బతకడానికి ఇబ్బందిగా ఉందని పోలీస్ వారు నాకు న్యాయం చేయాలని వేడుకున్నారు...అన్న చల్ల సత్యనారాయణ తో మాకు ప్రాణహాని ఉందని తెలిపారు...

# మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సన్నాహక సమావేశం




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పద్మశాలి కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహబూబాబాద్ కమిటీ సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడు చిలక మారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి జిల్లాలోని వివిధ మండలాల నుండి పద్మశాలి కుల బాంధవులు సంఘ నాయకులు అభిమానులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముందుగా కాశ్మీర్ పహెల్గాంలో ఉగ్రవాద ముష్కర్ల దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన వారికి ఆత్మ శాంతించాలని మౌనం పాటించారు. అనంతరం వివిధ మండలాల నుండి గ్రామాల నుండి విచ్చేసిన కుల బాంధవులు తమ తమ సమస్యలు, కులానికి కులం కుశంగా పనిచేసే విధంగా ఉండాలని మన సంఘం పదిమందిలో పద్మశాలి సంఘం అంటే చెప్పుకునే విధంగా ఉండాలని మన సంఘాన్ని ఆదరించే విధంగా అభిమానించాలని, మన సమస్యలను మనమే పరిష్కరించుకొని ప్రభుత్వం నుండి కులానికి అందాల్సిన ప్రభుత్వ పథకాలు, చేనేత హైన్లూమ్స్, పవర్ లూమ్స్, చిన్నపాటి పరిశ్రమలకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందించి చేనేత కుటుంబాల్లో వెలుగులు నింపే విధంగా కృషి చేయాలని తమ తమ సలహాలు అందించారు. అదే విధంగా పద్మశాలి కమ్యూనిటీ పరంగా ఒక వివాహ వేదికను ఏర్పాటు చేయాలని, మరియు చేనేతల పరిశ్రమలను ప్రోత్సహించే విధంగా, ప్రతి మండలానికి కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని, కులదైవమైన మార్కండేయ దేవాలయం నిర్మించుకొనుట కొరకు తమ వంతుగా స్థల సేకరణ చేస్తే మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మన పద్మశాలి ప్రాంత సంఘానికి దాదాపుగా 400 కోట్ల రూపాయల స్విఫ్ట్ ఫండ్ రుణాలు మాఫీ చేసిందని, గత ప్రభుత్వాలు ఏమి చేయకున్నా, ప్రస్తుత ప్రభుత్వం పద్మశాలి కులానికి ఎంతో ప్రాముఖ్యతనిస్తుందుకు క్యాబినెట్ మంత్రులకు, తెలంగాణ ఎంపీలకు, ఎమ్మెల్యేలకు పద్మశాలి సంఘం తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని, ఇక ముందు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కుటుంబ సభ్యులకు మున్ముందు ప్రభుత్వం నుండి వివిధ ఇన్స్టిట్యూషన్లలో చదువుకొని ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించాలని, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు,రాజీవ్ యువ వికాస్ పథకం వంటి ప్రభుత్వ స్కీం లలో పద్మశాలి సంఘానికి ప్రాధాన్యతను అందిస్తుందని అన్నారు. సన్నాహక సమావేశం అనంతరం మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహబూబాబాద్ జిల్లా పూర్తి కమిటీని నిర్ణయించారు. గౌరవ అధ్యక్షులు అనుమాండ్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వనపర్తి వెంకటేశ్వర్లు, కోశాధికారి బొమ్మ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాల సాగర్,పరికపండ్ల అశోక్, ఆదినారాయణ, రాజేశ్వర్, బాల్నే సుమన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులను పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

# వక్ఫ్ బోర్డు సంబంధించి కార్యాశాల నిర్వహించిన బిజెపి మండల పార్టీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన వక్ఫ్ బోర్డుకు సంబంధించి కార్యాశాల నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు వల్ల పేద ముస్లింలకు అన్యాయం జరుగుతుందని 80% వక్ఫ్ భూములు ముస్లీం నాయకుల చేతిలో ఉన్నాయని వక్ఫ్ చట్టం అడ్డం పెట్టుకొని ఎంఐఎం మరియు కాంగ్రెస్ నాయకులు బాగుపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి , ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడి సాగర్, భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, యాస వెంకట్ రెడ్డి, లోడి బద్రి, రాగటి మచ్చగిరి, మెట్టు కృష్ణారెడ్డి, మండల నాయకులు సాయిరెడ్డి చంద్రారెడ్డి, బూడిది నరసింహ, బబ్బురి శివలింగం, ఆకుల సత్తయ్య, గజ్జెల్లి మధు, స్వబ్బవిస్ నరసింహారావు, కోరే లక్ష్మణ్, బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్, పసుల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి బిఆర్ఎస్ సభకు బయలుదేరిన అన్ని మండలాల నాయకులు



**తొలి అక్షరం/నరసింహుల పేట ఏప్రిల్ 27:** డోర్నకల్ నియోజకవర్గం నుండి అన్ని మండలాలలో నుండి దంతాలపల్లి. నరసింహుల పేట.మండలం గ్రామం నుంచి ఎల్కతుర్తి బిఆర్ఎస్ సభకు బయలుదేరిన మండల యూత్ ప్రధాన కార్యదర్శిబిఆర్ఎస్ పార్టీ నాయకులు మంచాల శ్రీశైలం కెసిఆర్ సభ విజయవంతం చేయడమే మా లక్ష్యం అంటూ పయనం ఒక్క గ్రామంలోనే కాదు పల్లె పల్లెనా గులాబీ జెండాలను ఎగురవేయడంతో గుబాళించిన గులాబీ జెండాలు. ప్రతి దారి గులాబీ మయమై వరంగల్ జిల్లా ఎల్కతుర్తి వైపు పయనమై బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు. గ్రామాల్లో అంతటా ఇంటి పండుగలా సంబరాలు. కనీవినీ ఎరగని రీతిలో గ్రామాల నుంచి కదులుతున్న గులాబీ దళాలు 25వసంతాల బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని చరిత్ర చెప్పుకునేలా విజయవంతం చేయబోతున్న తెలంగాణ ప్రజానీకం. వచ్చేసారి అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతూ ముందుకు వెళ్తున్న కేసీఆర్ వెంట అడుగులు వేయడానికి ఒక సైనికులలా సిద్ధమవుతున్న గులాబీ దళం శ్రేణులు జై తెలంగాణ అంటూ బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు దేవయ్య మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచులు వెంకటేశ్వర్లు. మెరుగు శంకర్. లక్ష్మి. గ్రామపటి అధ్యక్షులు రవీందర్ రెడ్డి.తో పాటు తదితరులు పాల్గొన్నారు

# వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులు, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు

**● జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో మాహబూబాబాద్ జిల్లా ఎస్పీ ప్రజలకు కొన్ని కీలక సూచనలు చేశారు.విద్యార్థులు వేసవిలో చల్లదనం కోసం గ్రామాలలోని చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, ఎటువంటి రక్షణ సదుపాయాలు లేని చోట్ల ఈతకు వెళ్లనీయరాదని స్పష్టం చేశారు. స్నేహితుల ప్రోద్బలంతో అజాగ్రత్త చర్యలకు పాల్పడి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని విద్యార్థులకు హెచ్చరికలు జారీ చేశారు.అలాగే, వేసవి సెలవుల్లో ప్రజలు తమ సొంత ఊర్లకు, వివిధ ప్రదేశాలకు విహారయాత్రలకు వెళ్తున్న సందర్భంలో ఇంటి భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు:ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదును లాకర్‌లో భద్రపరచాలి లేదా తమ వెంట తీసుకెళ్లాలి.ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.ఇంటి లోపల మరియు బయట లైట్లు వెలిగించి ఉంచాలి.ఇంటి బయట తాళం వేసే ప్రసక్తి లేకుండా లోపల నుండి గొల్లెం వేసుకోవాలి.ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని మొబైల్ ద్వారా పర్యవేక్షించవచ్చు.అపార్ట్మెంట్లలో సీసీ కెమెరాలు మరియు వాచ్మన్ లను ఏర్పాటు చేయాలి.గడచిన రోజుల్లో పేపర్, పాల డెలివరీలను నిలిపివేయడం మంచిది.ఇంటి పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే డయల్ 100 కి లేదా దగ్గరి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి.ఇంటి పరిధి పోలీస్ స్టేషన్ మరియు ఏరియా కానిస్టేబుల్ సెల్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలి.మరియు, మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వడం చట్టపరంగా నిషిద్ధమని, అలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు స్పష్టం చేశారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే, మత్తు పదార్థాల వినియోగం మరియు బెట్టింగ్ లాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పోలీసులు యుద్ధ ప్రాతిపదికన రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నారని, ప్రజలు కూడా తమ భద్రత కోసం పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.జిల్లా ప్రజలందరూ వేసవి సెలవులు సురక్షితంగా గడిపేందుకు ఈ సూచనలు పాటించగలరని మాహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేసారు.

# ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డికి గ్రామ పంచాయతీ వర్కర్స్ సన్మానం



**తొలి అక్షర/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్ సీనియర్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. కురవి మండల కేంద్రంలో సింగ్ రమేష్, దడగల నరసయ్య, ఇరుగు సుగుణల ఆధ్వర్యంలో కురవి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ( ఏ ఐ టి యు సి అనుబంధం) ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ప్రభుత్వ విప్పు రామచంద్రనాయక్ సహకారంతో వారికి అన్ని విధాల ప్రభుత్వపరంగా సహాయం అందేటట్టు చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్ లు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో నుండి సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/నరసింహుల పేట 27 ఏప్రిల్:** మండలంలోని అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న 25వ రజతోత్సవ బహిరంగ సభకు గ్రామ శాఖ అధ్యక్షులు కొండపత్తిని జగదీశ్వర్. జిల్లా నాయకులు ఎండి కాజా మియా.ఆధ్వర్యంలో సభకు పెద్ద ఎత్తున నాయకులు బయలుదేరారు. ముందుగా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక రకమైన వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్లపాటు చేసిన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న. గండి సతీష్ నరసింహారెడ్డి. గిరి. బిచ్చు నాయక్ నరేష్. అల్వాల నవీన్ అన్ని మండలాల గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్పిటిసిలు సర్పంచులు వార్డు సభ్యులు కార్యకర్తలు తోపాటునాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ఈవోగా వెంకట్రావు నియామకం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని యాదగిరిగుట్ట మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఇ ఓ గా ఎస్. వెంకట్రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో ఆయన ఉమ్మడి జిల్లాలో నల్గొండ జాయింట్ కలెక్టర్ గా,యాదాద్రి భువనగిరి జిల్లాలో డిఆర్డీఓగా, సూర్యాపేట జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించారు.

# ఎల్కతుర్తి బిఆర్ఎస్ సభకు బయలుదేరిన గ్రామ నాయకులు




**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 27:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామం నుంచి ఎల్కతుర్తి బిఆర్ఎస్ సభకు బయలుదేరిన గుండెపూడి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కెసిఆర్ సభ విజయవంతం చేయడమే మా లక్ష్యం అంటూ పయనం ఒక్క గుండెపుడి గ్రామంలోనే కాదు పల్లె పల్లెనా గులాబీ జెండాలను ఎగురవేయడంతో గుబాళించిన గులాబీ జెండాలు. ప్రతి దారి గులాబీ మయమై వరంగల్ జిల్లా ఎల్కతుర్తి వైపు పయనమై బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు. గ్రామాల్లో అంతటా ఇంటి పండుగలా సంబరాలు. కనీవినీ ఎరగని రీతిలో గ్రామాల నుంచి కదులుతున్న గులాబీ దళాలు 25వసంతాల బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని చరిత్ర చెప్పుకునేలా విజయవంతం చేయబోతున్న తెలంగాణ ప్రజానీకం. వచ్చేసారి అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతూ ముందుకు వెళ్తున్న కేసీఆర్ వెంట అడుగులు వేయడానికి ఒక సైనికులలా సిద్ధమవుతున్న గులాబీ దళం శ్రేణులు జై తెలంగాణ అంటూ బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు

# ఉర్దూ ఘర్ షాది ఖానా మండల నూతన కమిటీ



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** ఆదివారం కేసముద్రం మండల ముస్లిం సోదరులు అందరు కలిసి ఉర్దూ ఘర్ మరియు మండల షాది ఖాన కమిటీని స్థానిక స్కూల్ ఉప్పరపల్లి రోడ్ నందు సమావేశమై మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ రజాక్ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎస్కే అమీర్ (విలేజ్), షేక్ జలాల్ శరీఫ్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ జలీల్ (అమీనపురం),సయ్యద్ నాగుల్ మీరా(పెనుగొండ),ఆటో జానీ (అర్పణపల్లి),ఎండి అమీర్(ఉప్పారపల్లి),ప్రధాన కార్యదర్శులుగా మొహమ్మద్ రఫీ (మాజీ ఉప సర్పంచ్),ఎండి మెయిన్ (అమీనపురం).సహాయ కార్యదర్శులుగా ఎండి బాషా (కల్వల),ఎండీ షాజహాన్ (కోరుకొండపల్లి),చాంద్ పాషా (అర్పణపల్లి),ఎండీ నురోద్దీన్,కోశాధికారి గా ఎండి తాజుద్దీన్...కార్యవర్గ సభ్యులుగా...ఎండి నజీర్,ఎండి జకీర్,షేక్ నజీర్ (ఎక్స్ కో ఆప్షన్),ఎండి యాకూబ్ డిష్,ఎండి రఫీ,మొహమ్మద్ షబ్బీర్ (బ్యాటరీ),సయ్యద్ నాగుల్ మీరా, షేక్ సలీం,మొహమ్మద్ అంకుష్ (రంగాపురం),మొహమ్మద్ బాషా,డాక్టర్ తాజుద్దీన్,ఎండి అంకుష్(ఉప్పరపల్లి).ఈ ఎన్నిక కేసముద్రం మండల గౌరవ సలహాదారులు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.గౌరవ సలహాదారులు ఎండి ఆయుబ్ ఖాన్, షేక్ రషీద్, షేక్ అమీర్, షేక్ మహబూబ్, షేక్ హాశం,ఎండి షబ్బీర్, ఎండి రఫీ ఖాన్, ఎండి నవాజ్, ఎండి నయీమ్, షేక్ ముజ్జు వీరి సమక్షంలో ఎన్నిక జరిగింది.

# ప్రజాపక్షం రిపోర్టర్ రమేశ్‌కు పితృవియోగం

**- వారిని వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర జర్నలిస్టు నాయకులు పేపర్ శ్రీనివాస్**

**తొలి అక్షరం/నందిగామ, ఏప్రిల్ 27:** రంగారెడ్డి జిల్లా,నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో షాద్ నగర్ ప్రజా పక్షం జర్నలిస్టు రమేష్ తండ్రి భౌతిక కాయం వద్ద పూల దండలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు రాష్ట్ర జర్నలిస్ట్ నాయకులు పేపర్ శ్రీనివాస్, వారితో పాటు సీనియర్ జర్నలిస్టు లు చెక్కల శ్రీశైలం, శ్రీనివాస్,శివ కుమార్,రాజు, వర్మ తదితరులు ఉన్నారు.



# వరంగల్‌కు కదిలిన గులాబీ దండు

● మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళిన గులాబీ శ్రేణులు ● 60 బస్సులు, 310 కార్లలో వరంగల్ సభకుకు వెళ్లిన పార్టీ కార్యకర్తలు, నాయకులు





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 27:** వరంగల్ కు నియోజకవర్గ దండు కదిలింది. మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు,నాయకులు, అభిమానులు వరంగల్ సభకు బారులు తీరారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవల్లో భాగంగా వరంగల్ ఎల్కుర్తిలో నిర్వహిస్తున్న సభకు నియోజకవర్గం నుంచి వేలాది మంది కార్యకర్తలు తరలి వెళ్లారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. 60 ప్రత్యేక బస్సుల్లో, 310 కార్లలో తోపాటు ఇతర వాహనాలలో గులాబీ శ్రేణులు సభకు వెళ్లారని చెప్పారు. ఊహించని స్థాయిలో స్వచ్ఛందంగా పార్టీ అభిమానులు, కెసిఆర్ అభిమానులు సభకు తరలిరావడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. కేశంపేట, కొందుర్గు, చౌదరి గూడెం, కొత్తూరు, నందిగామ, ఫారుక్ నగర్ మండలాలలోని ప్రతి పల్లె నుంచి కార్యకర్తలు సభకు తరలివచ్చారని, రజతోత్సవ సభ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని మరోమారు నిలిపే విధంగా నిలుస్తుందని చెప్పారు. సభకు తరలి వెళ్లిన వారిలో అన్ని గ్రామాల కార్యకర్తలు,నాయకులు, అభిమానులు ఉన్నారు.

# కుల మతాలకతీతంగానే రాజ్యాంగ సదస్సు



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో ఈనెల 29 న విఆర్ఎన్ గార్డెన్ లో ఉదయం 10 గంటలకు తెలంగాణ ఉద్యమకారులు, జాతీయ మాలమహానాడు ఆద్వర్యంలో రాజ్యాంగ రక్షణ సదస్సు ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నూతనంగా ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం చేసిన అద్దంకి దయాకర్ హాజరవుతారు,అదేవిధంగా అద్దంకి దయాకర్ కు ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని గుండ్లకుంట కాలనీలో ఏర్పాటు చేసిన కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ హాజరై మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, మనువాదాన్ని తీసుకువచ్చి రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తున్నారని అన్నారు. రాజ్యాంగం ఉంటేనే మన హక్కులు ఉంటాయని అన్నారు. అటువంటి రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి అందరూ ఏకం కావాలని అన్నారు. రాజ్యాంగం పైన జరిగే దాడిని అరికట్టడాని మనం ఏకం కావడానికే కుల మతాలకతీతంగా ఈ రాజ్యాంగ పరిరక్షణ సదస్సు ను ఏర్పాటు చేశామని ప్రజలు, ప్రజాస్వామికవాదులు, అందరు హాజరుకావాలని కోరారు.ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య,మాలమహానాడు రాష్ట్ర నాయకులు తవ్వ జయపాల్, నాయకులు కందుకూరి జాన్,పూల సురేష్, తలారి శైలజ, ఎల్లమ్మ, పగిడిపల్లి విజయలక్ష్మి, పూల కృష్ణ, గద్దల సరిత,వెంపటి తిరుపమ్మ, తోకల పద్మ, రజియా,సూర్ణపు సుహాసిని,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల ఒకరోజు జాతీయ జెండా జిల్లా సేవాదల్ ఆధ్వర్యంలో ఎగరవేసే కార్యక్రమం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రావు చౌరస్తా నందు లాల్జీ దేశాయ్ ఆల్ ఇండియా సేవాదళ్ అధ్యక్షులు మరియు రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ల ఆదేశం ప్రకారం యాదాద్రి జిల్లా నందు ప్రతి నెల ఒకరోజు జాతీయ జెండా జిల్లా సేవాదళ్ ఆధ్వర్యంలో ఎగరవేసే కార్యక్రమం బోనగిరి పట్టణం జగ్జీవన్ చౌరస్తా నందు ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథులుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ హాజరై మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడడానికి సేవాదళ్ పార్టీ వెన్నుముక లాంటిది. కావున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అందించే. సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి పట్టణము గ్రామాలలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలనీ ప్రజలకు తెలియజేసే కార్యక్రమాన్ని అందించే విధానాన్ని పార్టీ కార్యక్రమాలు మునుముందు కూడా క్రియాశీలంగా సేవాదళ్ పని చేయాలని ఈ కార్యక్రమం నిర్వహించడంతో సేవాదళ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం విచక్షణ రైతంగా కాల్పులు జరపడం పచ్చని కొండల్లో ఆహ్లాదకరమైన ప్రదేశంలో టూరిస్టులపై రక్తాన్ని కండ్ల చూడడం ఎంతో బాధాకరం ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని మనమందరం ఒకటై ఎదుర్కొనే రోజు ఏర్పడింది. కావున పాకిస్తాన్ ఖబర్దార్ ఖబర్దార్, భారత్ మాతాకీ జై అంటూ నినదించారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, టౌన్ సేవాదళ్ అధ్యక్షులు దాకూరి ప్రకాష్, మాజీ కౌన్సిలర్ వరుచర్ల కృష్ణ యాదవ్, మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి, మాజీ కౌన్సిలర్ కైరం కొండ వెంకటేష్, మాజీ కౌన్సిలర్ ఎండి లైక్ అహ్మద్, మార్కెట్ డైరెక్టర్ తాదూరి నరసింహ, నాకోటి రాము, ఏషాల ఉమాకాంత్, టౌన్ సేవాదల్ అధ్యక్షులు డాకురి ప్రకాష్, చిన్నగాని బలరాం ,ఎండి అక్రమ్, పుట్ట శివ ,పల్లెపాటి రామాంజనేయులు, సంతోష్ మాత టెంపుల్ ధర్మకర్త సోమ రవీందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, కానుగంటి,తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రాన్ని సాధించిన పార్టీ, తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ బీఆర్ఎస్ పార్టీ

● కేసీఆర్ పాలనలో సకలజనులు సంతోషంగా ఉన్నారు

● షాద్ నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు ● పార్టీ జెండాను ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ● వరంగల్ సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 27:** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన పార్టీ, సకలజనులకు సంపూర్ణ సంక్షేమాన్ని అందించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని పార్టీ కార్యాలయ ఆవరణలో గులాబీ జెండాను ఎగరవేసిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ ప్రజల చిరకాల వంచను నెరవేర్చి, ప్రత్యేక రాష్ట్రాలు సాధించిన ఘనత విఆర్ఎస్ పార్టీకి దక్కిందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. స్వరాష్ట్రంలో కెసిఆర్ పాలనలో అభివృద్ధిలోనే రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని అన్నారు. కెసిఆర్ పాలన తీరు దేశానికి ఆదర్శంగా నిలిచిందని, సకలజనులకు సంక్షేమ అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బందు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కెసిఆర్ కిట్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజల అభివృద్ధికి దోహదపడ్డాయని అభిప్రాయపడ్డారు. కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. టిఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ అని, ఎప్పటికైనా తెలంగాణ ప్రజల బాగోగులను చూచే ఏకైక పార్టీ గులాబీ పార్టీ అని అన్నారు. తెలంగాణ ప్రజల పార్టీ రజతోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని, రజతోత్సవాన్ని తెలంగాణ ప్రజలు పండుగల భావిస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే వరంగల్లో నిర్వహిస్తున్న రజోత్సవ వేడుకలకు నియోజకవర్గం నుంచి వేలాది మంది కార్యకర్తలు తరలి వెళ్లారు. సభకు వెళ్తున్న వాహనాలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జెండాను ఊపి స్వాగతం పలికారు. ప్రతి పల్లె నుంచి గులాబీ దండు వరంగల్ సభకు తరలివచ్చారని ఈ సందర్భంగా పలువురు నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలనీలా అభివృద్ధిపై కార్పొరేషన్ చైర్మన్‌కి వినతి పత్రాలు అందజేసిన కాలనీ ప్రెసిడెంట్లు

● సానుకూలంగా టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్27:** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కాలనీల అధ్యక్షులు తమ కాలనీలలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలపై వినతి పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి కి అందజేశారు.ఈ సందర్భంగా పలు కాలనీల ప్రెసిడెంట్లు మాట్లాడుతూ..గత 30 సంవత్సరాలుగా మీర్పేట్ గ్రామపంచాయతీ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడినప్పటికీ గతం నుండి ఇప్పటివరకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ గతం కంటే ఇప్పుడు కాలనీల విస్తరణ జనసంఖ్య పెరిగింది.కావున వాటి రిత్యా పలు సిసి రోడ్లు డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరిచే విధంగా తీర్చిదిద్దాలని సమావేశంలో పలు కాలనీలో ప్రెసిడెంట్లు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ని కోరడం జరిగింది.అనంతరం రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ...గతం కంటే ఇప్పుడు కాలనీల విస్తరణ పెరిగింది.మీరు తెచ్చినటువంటి అంశాలను అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియపరుస్తూ నేను చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి కార్పొరేషన్ ద్వారా కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన కాలనీ ప్రెసిడెంట్లు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ని శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కవితా బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ గోవర్ధన్ రెడ్డి,చీఫ్ అడ్వైజర్ రాఘవరావు,ఎన్బిఆర్ కాలనీ ప్రెసిడెంట్ సుబ్బయ్య,ఆదిత్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, మారుతీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ నరసింహ చారి, గౌతమ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ అంజల్ రావు, జగదీశ్వర్,నరేందర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

- బిఆర్ఎస్, బిజెపి నాయకులకు స్వాగతం పలికి కాంగ్రెసు పార్టీ కండువాలు కప్పిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామానికి చెందిన సుమారు 50 మంది బిఆర్ఎస్ మరియు బీజేపీ నాయకులు ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య .ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఆకర్షితులై నేతలు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం ప్రజలకు ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనం. కూరెళ్ల గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఆత్మకూరు(ఎం) మండలంలో కూరెళ్లను నెంబర్ వన్ గ్రామంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నాను అని తెలిపారు.

# ఉగ్రవాదాన్ని అరికట్టాలి

- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఏప్రిల్ 27:** పహల్గంలో పర్యాటకులపై అత్యంత కిరాతకంగా దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, దాడి పై సమగ్ర విచారణ జరిపించి బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కాసు మాధవి ప్రభుత్వాన్ని కోరారు. పహల్గాం ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ వరంగల్ దేశాయిపేటలో ఉగ్రవాదుల చేతిలో అమరులైన వారికి నివాళిగా క్రొవ్వొత్తులతో ర్యాలి నిర్వహించారు. ఉగ్రవాదులు అమాయక ప్రజల ప్రాణాలని అతి కిరాతకంగా పొట్టన పెట్టుకున్నారని, ఇది ప్రజాస్వామ్యం పై జరిగిన దాడి అన్నారు. ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి ముష్కరులను కటినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, దేశ ప్రజల ప్రాణాలను, దేశ సంపదను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు సుమ, మద్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా కమిటి సభ్యురాలు రమ, కావ్య, జయమ్మ, లచ్చమ్మ, యశ్వంత్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

### కబ్జా గురైన స్మశాన వాటిక రోడ్డు పునర్దనించకపోతే

# ఆమరణ నిరాహార దీక్ష...

● సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్

**తొలి అక్షరం/జమ్మికుంట,ఏప్రిల్27:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం స్మశాన వాటిక దారి 9 ఫీట్ల రోడ్డు విషయమై ఈనెల 22వ తేదీన జమ్మికుంట పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్ హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు తో పాటు జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు లను మర్యాదపూర్వకంగా కలిసి స్మశాన వాటిక రోడ్డు కబ్జా విషయమై గతంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు కబ్జా గురైన భూమిలో బోర్డును పాతడం జరిగింది ఇట్టి బోర్డును కబ్జాదారుడు తొలగించి అక్రమంగా కాంపౌండ్ వాళ్ళు నిర్మాణం చేపట్టాడు ఇట్టి విషయంపై సామాజిక కార్యకర్త సిలువేరు శ్రీకాంత్ హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు తో పాటు జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు లను కబ్జా గురైన స్థలానికి తీసుకువచ్చి విచారణ చేపట్టడం జరిగింది జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు కబ్జాకు గురైన రోడ్డును నక్ష తెప్పించి స్మశాన వాటికకు పాత రోడ్డును ఎలాగైతే ఉందో రోడ్డును పునర్ధరించే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పినప్పటికీ కూడా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు ఇట్టి విషయంపై సామాజిక కార్యకర్త సిల్వర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇట్టి రోడ్డుకు సంబంధించిన సర్వే నంబర్స్ 793/A/2,793/B కొందరు రాజకీయ నాయకుల అండదండలు కబ్జాదారుడికి ఉండడంతో ఇట్టి స్మశాన వాటిక రోడ్డు విషయమై రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగి రెవిన్యూ అధికారులు జాప్యం చేస్తున్నారని ఇట్టి విషయమై రెండు మూడు రోజుల్లో కబ్జా గురైన స్మశాన వాటిక రోడ్డు మరియు అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను తొలగించి తక్షణమే రోడ్డు నిర్మాణం పూర్తి చేపట్టకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని సిలివేరు శ్రీకాంత్ తెలిపారు

